## బకాయిలు చెల్లించాలి
3






# ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
మంగళవారం । 8 । జూలై । 2025 పేజీలు 6

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రారంభించబోతున్నాం





5

- సమగ్రాభివృద్ధికి పటిష్ఠ చర్యలు
- 100 పడకల ఆసుపత్రి, ట్రామా సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు
- విద్యుత్ సరఫరా సజావుగా సాగేందుకు సబ్ స్టేషన్ల నిర్మాణం
- పెండింగ్ సాగునీటి ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- లాభసాటి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి
- మిషన్ భగీరథ అదనపు పైప్ లైన్ నిర్మాణ ప్రతిపాదనలు సమర్పించాలి
- రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి జులై 07

# అన్నంలో పురుగులు



6

● గిరిజన గురుకుల పాఠశాల వసతిగృహ విద్యార్థినుల రాస్తారోకో ● ఎల్లారెడ్డి బాన్సువాడ ప్రధాన రహదారిపై బైఠాయింపు ● ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన కలెక్టర్ ఆదేశాలతో ఘటనా స్థలానికి అదనపు కలెక్టర్ ● వసతి గృహం క్షుణ్ణంగా తనిఖీ ● అనంతరం వారితో కలిసి భోజనం చేసిన విక్టర్ ●ఆయన కంచంలోనూ వెలుగు చూసిన పురుగులు పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చిన స్టూడెంట్స్ ● పరిష్కరిస్తామని హామీ - ఎల్లారెడ్డి జూలై-7(ప్రజా జ్యోతి)



# ప్రధానోపాధ్యాయులకు సన్మానం

**బాల్కొండ ఆర్సి జూలై 7 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలం లోబెజ్జోరా జడ్పీహెచ్ఎస్ బెజ్జోరా పాఠశాల జిల్లాస్థాయిలో పదవ తరగతి ఫలితాలలో, ఎన్.ఎం.ఎస్ ఫలితాలలో, టాలెంట్ టెస్ట్ లలో, ఐఐఐటి సీట్లలో మంచి ఫలితాలు సాధించినందుకు పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కిషన్ ఈరోజు జడ్పీహెచ్ఎస్ బెజ్జోరా పాఠశాల విచ్చేసి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ ఇంచార్జ్ లక్ష్మణ్ పటేల్ ,బోగ లక్ష్మణ్ రిటైర్డ్ ఎంఈఓ రవీందర్ రెడ్డి , భీంగల్ ఎంఈఓ స్వామి , భీంగల్ మండల అధ్యక్షులు ఎడ్ల శేఖర్ ప్రధాన కార్యదర్శి కర్నాల శ్రీనివాస్ , మండల కార్యవర్గ సభ్యులు ,రిటైర్డ్ ఉపాధ్యాయులు గుమ్మల గంగాధర్ , మురహరి పాల్గొనడం జరిగింది. జిల్లాస్థాయిలో మంచి ఫలితాలు తీసుకురావడానికి చేసిన కృషిని గుర్తించి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను సన్మానించిన ప్రతి ఒక్కరికి జడ్పీహెచ్ఎస్ బెజ్జోరా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హఫీజుద్దీన్ తెలియజేశారు

## “సూపర్ బ్రెయిన్ యోగ”పై కార్యశాల



**బాల్కొండ ఆర్ సి జూలై 7 ప్రజా జ్యోతి** ఈ రోజు మన భీమ్గల్ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర అవార్డు గ్రహీత, ఇటీవల గుంజీళ్ళ మాస్టారుగా ప్రసిద్ధి గాంచిన అందె జీవన్ రావు “సూపర్ బ్రెయిన్ యోగ” అంశంపై కార్యశాల నిర్వహించినారు. మన దేశంలో పాఠశాలలలో విద్యార్థులచే గుంజీలు తీయించడాన్ని శిక్షగా పరిగణించడం వలన ఈ పద్ధతి కనుమరుగవుతున్న తరుణంలో గుంజీలు తీయడం అనేది పాశ్చాత్య దేశాలలో “సూపర్ బ్రెయిన్ యోగ” అనే ఆధునిక పేరుతో ప్రాచుర్యంలోకి వచ్చిందని అందె జీవన్ రావు తెలిపినారు. సూపర్ బ్రెయిన్ యోగ అనేది గుంజీల మెరుగైన విధానమని, క్రమ పద్ధతిలో సూపర్ బ్రెయిన్ యోగా చేయడం ద్వారా మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని తాజా పరిశోధనలు తెలియజేస్తున్నాయని, ఆ పరిశోధనా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించినారు. క్రమ పద్ధతిలో సూపర్ బ్రెయిన్ యోగా చేయడం వలన విద్యార్థులలో జ్ఞానము, ఏకాగ్రత, గుర్తుంచుకోవడం, అభ్యసనం, సమస్యా పరిష్కారం, మెరుగైన శ్రద్ధ, సృజనాత్మక, ఆసక్తి, మానసిక శక్తి, మానసిక సమతుల్యత, రోగ నిరోధక శక్తి మొదలైనవి పెంపొంది ఆందోళన నుండి ఉపశమనం కలుగుతుందని తెలిపినారు. అందె జీవన్ రావు పదవీ విరమణ చేసి పది సంవత్సరాల తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడే సూపర్ బ్రెయిన్ యోగా అంశపై పరిశోధన కొనసాగిస్తూ రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సులలో పాల్గొనడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ స్వామి ..గట్టు ఈశ్వర్ , రాజ్కుమార్ మరియు వాసుదేవ్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో ఎమ్మార్పీఎస్ కీలక పాత్ర : మైలారం బాలు



**ఆర్మూర్:** మాదిగల ఆకాంక్షలను నెరవేర్చడంలో ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి మైలారం బాలు మాదిగ అన్నారు. ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి జన్మదినం సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ గత 31 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ, ఆరోగ్యశ్రీ, వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పింఛన్ల పెంపు వంటి అనేక ప్రజా సమస్యలపై ఎమ్మార్పీఎస్ విజయవంతంగా ఉద్యమాలు నిర్వహించి ఫలితాలు సాధించిందని వివరించారు. మందకృష్ణ మాదిగ గారి ఉద్యమాల వల్ల మాదిగ జాతికి ఆత్మగౌరవం లభించిందని, అణగారిన వర్గాలకు ఆయన స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి శ్యామ్ మాదిగ, సీనియర్ నాయకులు ఇందరపు రాజు మాదిగ, మండల అధ్యక్షుడు రాము మాదిగతో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందాలి



**భీమ్ గల్ జూలై 7 ప్రజాజ్యోతి** ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని భీమ్ గల్ సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి కోరారు. సోమవారం స్థానిక ప్రభుత్వ దవాఖాన వైద్యుడు అజయ్ పవర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని వైద్యులతో పాటు సిబ్బంది సమయపాలన పాటించేలా చూడాలని, రోగులకు కావాల్సిన మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. అత్యవసర మందులైన పాము కాటు, కుక్క కాటుకు కావాల్సిన మందులు సైతం అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం కావడంతో ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని, ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం స్థానిక కస్తూరిభా పాఠశాల లో విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందజేయాలని సమస్యలు ఉంటే సర్వసమాజ్ దృష్టికి తేవాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా భోజనశాల మంజూరైన నేపథ్యంలో త్వరలో నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించి, ఆవరణ శుభ్రం చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సర్వసమాజ్ కమిటీ సభ్యులు బర్ల మోహన్ ఉన్నారు.



## చిన్నారి శివానిది హత్యా? సహజ మరణమా?

### కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**బాల్కొండ ఆర్ సి జూలై 7 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో తేదీ 7.7.2025 నాడు గోనుగుప్పుల గ్రామానికి చెందినటువంటి వంజరి అలియాస్ గంగోని మల్లేష్ తండ్రి పేరు చిన్న రాజన్న వయస్సు 37 సంవత్సరాలు దరఖాస్తు ఇవ్వడమైనది ఏమనగా అతని భార్య అయినా సిరసు రమ్య తాగుడుకు బానిసాయి తన ఐదు నెలల కూతురు అయినటువంటి శివాని నీ పట్టించుకోకుండా ఉండడంతో ఫిర్యాదుదారుడు రమ్యను మందలించగా రమ్య తన కూతురు కారణంగా వారి సంసార జీవితంలో గొడవలు జరుగుతున్నాయని భావించి నిన్న తేదీ 6 7 2025 నాడు ఉదయం 9 గంటలకు ఫిర్యాదుదారుడు పని నిమిత్తం బయటికి వెళ్ళగా అదే అదునుగా భావించి రమ్య తన కూతురు అయిన శివాని ని హత్య చేసినది అని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సందీప్ అన్నారు ఆర్మూర్ రూలర్ సిఐ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు



## ఫ్లెక్సీల ఏర్పాటు

**భీమ్ గల్ జూలై 7 ప్రజాజ్యోతి** భీంగల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఫ్లెక్సీ లు ఏర్పాటు చేశారు. వర్షాకాలం పొంచి ఉన్న వ్యాధుల నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయించడం జరిగిందని గౌరవ మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ల్లో డెంగ్యూ, చికెన్ గున్య, మలేరియా నిర్మూలన పై అవగాహన చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యాధులు వాటి లక్షణాలు ఫ్లెక్సీ ల్లో వివరించడం జరిగింది. ఫ్లెక్సీ ల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ఆసుపత్రి లో వైద్యపరీక్షలు చేయించుకోవాలని కోరారు.

## గుమస్తా సంఘం అధ్యక్షుడిగా బాల ఆంజనేయులు



**నిజామాబాద్ అర్బన్ ప్రజాజ్యోతి జులై 07:** నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. గుమస్తా సంఘంలో మొత్తం 300 మంది ఓట్లు ఉండగా 278 ఓట్లు పోలయ్యాయి. సోమవారం గుమస్తా సంఘంలో ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు జరిగాయి. సాయంత్రం 5 గంటలకు ఎన్నికల అధికారులు ఫలితాలు వెల్లడించారు. గుమస్తా సంఘం అధ్యక్షుడిగా బాల ఆంజనేయులు 204 భారీ ఓట్లతో ప్రత్యర్థి కొక్కు నర్సయ్య పై గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి గా గట్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు గా రాజ్ గణేష్ 27 ఓట్ల తో గెలుపొందారు. కోశాధికారిగా వెంకటేష్ 20 ఓట్లతో గెలుపొందారు. సంయుక్త కార్యదర్శిగా శివ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కమిటీ సంబరాలు నిర్వహించారు. వ్యాపారులు గుమస్తా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. దాడువాయి సంఘం అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ అభినందనలు తెలిపారు.



## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదినం

**బాల్కొండ ఆర్ సి జూలై 7 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం లో జగిర్యాల్ గ్రామంలో ఈ రోజు సామాజిక ఉద్యమకారుడు, ఆరోగ్యశ్రీ, వికలాంగుల, వితంతు పెన్షన్ల ఉపకర్త, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా జగిర్యాల్ గ్రామంలో దండోరా సభ్యులు కేక్ కట్ చేయడం జరిగింది ... ఈ కార్యక్రమంలో గడల ప్రసాద్, మహేష్ గోపి రాజారామ్ జలపతి గంగాధర్ రాజు చింటూ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ నేత కేసరి సిద్ధయ్య మృతి

### పార్టీకి తీరని లోటు మాజీ ఎమ్మెల్యే

**రాజంపేట జూలై 7 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కేసరి సిద్ధయ్య (55) గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. ఇటీవల అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఈ వార్త తెలుసుకొని వెంటనే గుండారం గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిద్ధయ్య మరణం పార్టీకి, గ్రామానికి తీరని లోటు. ఆయన అందరికీ సహాయపడే మంచి మనిషి. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటాం, అని బరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కుటుంబానికి సంతాపం తెలిపారు.



## అన్నదానం



**బీర్కూర్ బాన్సువాడ ఆర్ సి జులై 07 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూరు మండలం, బైరాపుర్ గ్రామంలో తెలంగాణ రెండవ పండ రిపూర్ విట్టలేశ్వర రుక్మిణి ఆలయములో మాజీ జెడ్పిటిసి సభ్యులు ద్రోణవల్లి సతీష్ తొలి ఏకాదశిని పురస్కరించుకొని సోమవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాండురంగ రుక్మిణి అమ్మవారి దర్శనం అనంతరం ఉపవాస దీక్షలను విడిచి పెట్టారు. అనంతరం ద్రోణవల్లి సతీష్ మాట్లాడుతూ బైరాపూర్ గ్రామంలో గ్రామస్తులు మద్యపానానికి దూరంగా ఉంటూ భగవంతుని స్మరణ చేస్తున్నారని కర్ణాటక ,మహారాష్ట్ర, తెలంగాణ నుండి భక్తులు వార్కారీలు భజనలతో కాలినడకన పెద్ద సంఖ్యలో వస్తున్నారని రానున్న రోజుల్లో ఈ పుణ్యక్షేత్రం దేదీప్యమానంగా విరజిల్లుతుందని భక్తులు కోరిన కోరికలను తీర్చుతూ తెలంగాణ రెండవ పండర్ పూర్ పుణ్యక్షేత్రం అవుతుందని తెలిపారు.

# బకాయిలు చెల్లించాలి

### పి డి ఎ స్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సురేష్




**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జులై 7:** కామారెడ్డి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పి డి ఏస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వాలు విడుదల చేయకపోవడం వలన విద్యార్థుల చదువు పూర్తి అయిన తర్వాత పై చదువులకు వెళ్లాలంటే టిసి మెమో బోనఫైడ్ సర్టిఫికెట్స్ అవసరం ఉంటాయి కనుక స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై మీరే ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేయడం జరుగుతుంది ఆ ఫీజులు చెల్లించలేక విద్యార్థులు వారి ధృవపత్రాలను కళాశాలలోనే వదిలివేయటం వలన పై చదువులకు వెళ్లడం లేదు దీని ద్వారా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది కావున ప్రజా పాల న పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఇచ్చినటువంటి ఆరోగ్యారెంటీల అమలు చేయడమే కాకుండా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు మరియు 2005 విద్య హక్కు చట్టం ప్రకారం ఫీజుల నియంత్రణ చట్టని అమలు అమలు చేయకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనార్జిని ధ్యేయంగా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు దీనిపైన ప్రభుత్వాలు దృష్టి సాధించి ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని వారు అన్నారు మరియు గ్రామాల నుండి పట్టణానికి చదువుకోవడానికి వచ్చే పేద విద్యార్థులకు బస్ పాస్ తీసుకోవడం ఇబ్బందిగా ఉన్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం 15% చార్జీలు పెంచడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది తెలంగాణ పునర్నిర్మాణంలో భాగమయ్యే విద్యార్థులపై బస్సు పాసులపై 15% చార్జీలు పెంచడం కుదిబండల మారిందన్నారు మరియు ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసి పోషక ఆహారం అందించాలని వారు డిమాండ్ చేశారు పైన పేర్కొన్న డిమాండ్లు నెరవేర్చకపోతే భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా మంత్రుల సీఎం క్యాంప్ ఆఫీసులను ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాందాస్, జిల్లా నాయకులు సాయికుమార్, శ్రీకాంత్, రాజేష్, మమత, కావ్య, లావణ్య ,మౌనిక, నాలుగు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# దళిత రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలి

### ప్రజావాణిలో అక్కాపూర్ గ్రామస్తుల ఫిర్యాదు



**కామారెడ్డి ప్రతినిధి జూలై 7.(ప్రజాజ్యోతి)** అక్కాపూర్ గ్రామానికి చెందిన దళిత రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామానికి చెందిన దళిత రైతులు సాగు చేసుకుంటూ బతుకుతున్న భూములకు పోడు పట్టాలు ఇప్పించాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు జరిగింది. ఈ సందర్భంగా దళిత రైతులు నాగరపు కిష్టవ్వ, గడ్డం మధు, సంగు బాలయ్య మాట్లాడుతూ గత 60 ,70 సంవత్సరాల క్రితం నుండి భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని, గత కొన్ని రోజులుగా ఫారెస్ట్ అధికారులు పోలీసు బలగాలతో అక్కాపూర్ గ్రామంలో మేము సాగు చేసుకుంటూ బతుకుతున్న భూములను ఫారెస్ట్ అధికారులు మాపై కేసులు పెట్టి మమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గత కొన్ని సంవత్సరాలుగా బోరు, మోటర్, వేసుకొని పంటలు పండించుకోని జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. అట్టి 50 ఎకరాల భూములకు పోడు పట్టాలు ఇవ్వాలని పంట పండించుకోని బ్రతకడానికి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోని మాకు న్యాయం చేయాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి తెలియజేయడం జరిగిందని తెలిపారు. దయచేసి జిల్లా కలెక్టర్ 100 కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రజావాణిలో కలెక్టర్ ని వేడుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, రాజేందర్ శ్రీనివాస్, రాజవ్వ, సంతోష్, లక్ష్మి, ఎల్లయ్య, దేవయ్య, రేణుక, రాజబాబు, సంతోష్, నితిన్, సంతోష్, రాజయ్య, పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్



**కామారెడ్డి ప్రతినిధి జూలై 7. (ప్రజాజ్యోతి)** సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో కామారెడ్డి ఆర్డిఓ వీణ తో కలిసి ప్రజలండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి 107 అర్జీలు వచ్చినాయి. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి శనివారంలోగా దరఖాస్తులను పరిష్కరించి ఆర్జి దారులకు న్యాయం చేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనల ఉల్లంఘనతోనే కూల్చివేత

## డీఎల్పీఓ సురేందర్



**ఎల్లారెడ్డి జూలై- 7 (ప్రజా జ్యోతి):** నిబంధనలు అతిక్రమిస్తేనే మల్కాపూర్ గ్రామానికి చెందిన పెద్దేడ్ల నర్సింలు ఇంటిని కూల్చివేసామని ఎల్లారెడ్డి డివిల్పి ఓ సురేందర్ తెలిపారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సింలు అనే వ్యక్తి మల్కాపూర్ గ్రామ పంచాయతీ నుండి 90.90 చదరపు గజాలలో ఇంటి నిర్మాణం కోసం డిసెంబరు ఒకటి 2021న అనుమతి పొందాడని తెలిపారు. అనుమతి పొందినప్పటి నుండి రెండు సంవత్సరాల గడువులోగా నిర్మాణం పూర్తి చేయవలసి ఉందని కానీ, అతను 106 చదరపు గజాలలో ఇంటి నిర్మాణం చేపట్టాడన్నారు. అంతేగాక ఇచ్చిన గడువు ముగిసిన సంబంధిత రివాల్యుడేషన్ పొందకుండా నిర్మాణాన్ని కొనసాగించాడు అన్నారు. ఇది ఇలా ఉండగా గ్రామస్తులు నుండి ఫిర్యాదులు వచ్చిన తర్వాత అతడు ఇంటి నిర్మాణ పరిమితి చట్టబద్ధంగా రద్దయినట్లు ఆయన తెలిపారు. గ్రామానికి చెందిన ఆశమొల్ల సాయిబాబా అనే వ్యక్తి 2024 జూలై 12న కామారెడ్డి జిల్లా కలెక్టర్కు ఈ విషయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు 2024 సెప్టెంబర్ 10న గ్రామానికి వెళ్లి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి, రెండు గజాల స్థలాన్ని అక్రమంగా నిర్మించారని తేల్చామన్నారు. అనంతరం 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఇంటి నిర్మాణదారుడైన నర్సింలుకు గ్రామపంచాయతీ నుండి నిర్మాణాన్ని ఆపాల్సిందిగా కోరుతూ మూడు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. అయినా అతను నిర్మాణాన్ని ఆపకపోవడంతో 2025 జూన్ 25న ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నెంబర్ 122 బై 2025 నమోదు చేయడం జరిగిందని, అనంతరం కొంత గడువు ఇచ్చి అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయమని చెప్పిన వినలేదన్నారు. అనంతరం పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం 2025 జూలై 4వ తేదీన డి ఎల్ పి ఓ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారుల సమక్షంలో అక్రమ నిర్మాణాన్ని జెసిబితో తొలగించినట్లు ఆయన స్పష్టం చేశారు. అంతే తప్ప తమకు ఎవరిపైన వ్యక్తిగత ద్వేషం గానీ, కక్షలు గానీ లేవని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జి ఎంపీడీవో ప్రకాష్, మల్కాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య విద్యాసంస్థకు నోటీసులు



**బాన్సువాడ ఆర్ సి జూలై 07( ప్రజా జ్యోతి)** నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న శ్రీ చైతన్య టెక్నో పాఠశాలకు సోమవారం జరిమానా నోటీసులు జారీచేశారు. గుర్తింపు లేకుండా విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బాన్సువాడ పట్టణం వీక్లీ మార్కెట్ రోడ్డులోగల శ్రీ చైతన్య విద్యా సంస్థ పై మండల విద్యాశాఖ అధికారి తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలోతొక్కుతూ తరగతులు కొనసాగిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని వివరణ కోరుతూ, అధికారికంగా నోటీసు జారీ చేశారు.ఈ పాఠశాలగుర్తింపులేకుండావిద్యాకార్యక్రమాలు నిర్వహిస్తున్నదనే ఫిర్యాదులపై తేదీ 04.07.2025న రెండోసారి పర్యవేక్షణ చేపట్టిన మండల విద్యాధికారి, అయినా పాఠశాల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని నివేదికలో పేర్కొన్నారు. పాఠశాల.మూసివేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, పాఠశాల యాజమాన్యం ఆదేశాలను బేఖాతరు చేస్తూ తరగతులు కొనసాగిస్తోంది.10,000 జరిమానా లేదా ?1 లక్ష వరకు జరిమానా విధించే అవకాశం ఉందనీ విద్యాశాఖ అధికారులు తెలిపారు.

### తల్లిదండ్రుల్లో ఆందోళన

గుర్తింపు లేకుండా పాఠశాల నడిపిస్తూ మోసం చేస్తున్నారని పలు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.. పిల్లల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గుర్తింపు లేకుండా ఈ శ్రీ చైతన్య విద్యాసంస్త ను మొండిగా నడపడం పై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి

# దళిత నాయకుడి కుటుంబానికి పరామర్శ

## ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే సురేందర్



**ఎల్లారెడ్డి జూలై- 7(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని మల్కాపురం గ్రామానికి చెందిన భాజపా మండల పార్టీ అధ్యక్షుడు దళిత నేత పెద్దడ్ల నర్సింలు ఇటీవల నూతనంగా నిర్మిస్తున్న గృహాన్ని అధికారులు పెద్ద ఎత్తున మోహరించి గృహాన్ని కులగొట్టడం జరిగిన విషయం అందరికీ తెలిసింది.ఇందులో భాగంగా సోమవారం ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ గ్రామాన్ని సందర్శించి వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా ఎవరికైనా అన్యాయం జరిగితే తక్షణమే స్పందిస్తానని ఆయన అన్నారు. రాష్ట్రంలో నియోజకవర్గంలో ఎన్నో అక్రమ కట్టడాలు ఉన్నా కూడా ఒక దళిత జాతికి చెందిన నర్సింలు రాజకీయంగా ఎదుగుదలను ఓర్వలేకనే అధికార పార్టీ ఎమ్మెల్యే ఆయన అనుచరులు ఒత్తిడితో ప్రభుత్వ అధికారులు అక్రమంగా ఆయన నివాస గృహాన్ని కూల్చివేశారని ఆయన తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. కేవలం దళిత నేత అనే కారణంతో అందులో ప్రతిపక్ష భాజపా పార్టీలో ఉన్నాడని కక్షపూర్వకంగానే ఆయన ఇంటిని నేలమట్టం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం నర్సింలు కుటుంబానికి 61,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్, సొసైటీ అధ్యక్షులు ఏగుల నర్సింహులు, పటేల్ సాయిలు, డి సి సి డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎరుకల సాయిలు, భూమిగారి రాము కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులు నాగం సురేందర్, శ్రీనివాస్ నాయక్, శ్రవణ్, మాజీ సర్పంచ్ లు రఘువీర్ గౌడ్, అబ్దుల్ అలీ, మల్లారెడ్డి, నాగం రాజయ్య, వసంతం గంగారెడ్డి, విట్టల్, పాత్రే, నారాయణ, దయాకర్,పృథ్వీరాజ్, అరవింద్ గౌడ్, బర్కత్తుల్లా, కపిల్ రెడ్డి, రవి, ముధం సాయిలు, రాముతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల పాఠశాల పరిశీలన

**ఎల్లారెడ్డి జూలై 7 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి సాంఘిక సంక్షేమ గిరిజన గురుకుల పాఠశాల హాస్టల్లో పురుగుల అన్నం పెడుతున్నారని విద్యార్థులు ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టడంతో విషయం తెలుసుకున్న జిల్లా ఆలిండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు రాథోడ్ సురేందర్, ఎల్లారెడ్డి మండల బంజారా నాయకులు హాస్టల్ ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. గత వారం రోజుల నుంచి అన్నంలో పురుగులు వస్తున్నాయని ఈ విషయాన్ని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లిన తమ సమస్యలను పట్టించుకోవడంలేదని విద్యార్థులు కంటతడితో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన నాయకులు జాయింట్ కలెక్టర్ విక్టర్ దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులు తమ సమస్యలను చాలా ఆవేదనతో చెబుతున్నారని సమస్యను వెంటనే పరిష్కరించాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యమే కారణమని తీవ్ర ఆగ్రహ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బంజారాల నాయకులు తదితరులు ఉన్నారు.






# కమిటీలకు ఆహ్వానం

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 07.** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ అలాగే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ ఖాసిం ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం సాధన కమిటీలో నియోజకవర్గాలు మండలాలు గ్రామ కమిటీలు, ఆహ్వానం పడుతుందని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ ఖాసీం తెలిపారు. యొక్క సమాచార హక్కు చట్టం సాధన కమిటీ లో బాగా స్వాములు కావాలనుకున్నవారు ఈ కింది నెంబర్లకు సంప్రదించగలరు, 9490505150 9704872972 మనవి.

# ట్రిపుల్ ఐటీకి విద్యార్థి ఎంపిక



**రామారెడ్డి జూలై 7 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రం రంగంపేట గ్రామానికి చెందిన చెట్టుకూరి మేధా పదవ తరగతి లో 581 మార్కులతో ఉత్తీర్ణత సాధించి బాసర్ త్రిబుల్ ఐటీ లో సీటు రావడం వల్ల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.




# ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కన్వీనర్‌గా సిద్ధం విఠల్

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 07.** బాన్సువాడ మండలానికి చెందిన సుద్దం విఠల్ ఉమ్మడి నిజామాబాద సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ గా బాధ్యతలు నియామక పత్రం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడైన డాక్టర్ చంటి ముదిరాజ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భం సుధాం విట్టల్ మాట్లాడుతూ ఆర్టిఐ బాధ్యతలు అప్పగించి నందుకు ముదిరాజ్ చంటికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కారు బోల్తా

**పిట్లం ప్రజా జ్యోతి జూలై 7** పిట్లం జాతీయ రహదారి-161పై కారు పల్టీలు కొట్టింది. స్థానికులు తెలిపిన వివరాలు.. హైదరాబాద్ వైపు నుంచి బిచ్కుంద వైపుగా వెళ్తున్న కారు పిట్లం సమీపంలోని బ్రిడ్జి వద్ద ఒక్కసారిగా అదుపు తప్పి పల్టీలు కొట్టింది. కారులో ఒక్కరే ప్రయాణిస్తున్నారు. కారు పల్టీ కొట్టడంతో కారులో నుండి బెలూన్ విడుదలయ్యాయి. దీంతో కారులో ఉన్న వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. హైవే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పిట్లం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు హైవే సిబ్బంది పేర్కొన్నారు.





## బంజారా సేవా సంఘం మండలాధ్యక్షుడిగా దేవసౌత్ రమేష్

**నాగిరెడ్డిపేట్,జులై07(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు.ఎల్లారెడ్డి పట్టణంలోని గిరిజన కమిటి సంఘంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగిరెడ్డిపేట మండల అధ్యక్షునిగా దేవసౌత్ రమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్షుడు సురేందర్ రాథోడ్  ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షులుగా బాబు,వసురం,ప్రధాన కార్యదర్శిగా రమేష్ ,కోశాధికారిగా సర్వన్, గౌరవ అధ్యక్షులు కోర్ర వసురం, ఆర్గనైజేషన్ కమిటీ మాలోత్ గోప్య  కమిటీ మెంబర్,గోపి,కిషన్, పిర్యా ,లాలు ,చందు లను ఎన్నుకున్నారు .ఈ సందర్భంగ  అధ్యక్షుడిగా రమేశ్ నాయక్,  మాట్లాడుతూ, ఎన్నికైన సభ్యులు సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించాలని, గిరిజనుల అభ్యున్నతి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మంత్రికి స్వాగతం పలికిన నిజాంసాగర్ నాయకులు



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూలై 7** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గ పర్యటనలో భాగంగా సోమవారం నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి చౌరస్తాలో  పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, ముఖ్య నాయకులు శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. నిజాంసాగర్ మండలంలోని పంచాయతీరాజ్ రోడ్లను, రోడ్లు భవనాలు శాఖ పరిధిలోకి తీసుకురావాలని, నిజాంసాగర్ మండల కేంద్రంలోని సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించే విధంగా చొరవ తీసుకోవాలని ఆయనను కోరారు. పలు సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. మంత్రి వెంట జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే సంజీవరెడ్డి  ఉన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, పిట్లం మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

### స్వాగతం పలికిన కలెక్టర్ సాంగ్వాన్



**పిట్లం ప్రజా జ్యోతి జూలై 07.** మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని సోమవారం జుక్కల్ నియోజకవర్గ పర్యటన సందర్భముగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జాయింట్ కలెక్టర్ విక్టర్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ముందుగా నిజాంసాగర్ చౌరస్తాలో పిట్లం, నిజాంసాగర్ కాంగ్రెస్ ముఖ్య నాయకులను ఆయనకు స్వాగతం పలికారు. తదనంతరం పిట్లం మండలంలోని తిమ్మానగర్ వద్ద 4.86 కోట్లతో నూతనంగా నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు.  గత ప్రభుత్వాల ఆయంలో కానీ అభివృద్ధి పనులు.. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో మరెన్నో  శంకుస్థాపనలు చేసుకుందామని ఆయన పేర్కొన్నారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి మండల సీనియర్ నాయకులు సూరత్ రెడ్డి పలు సమస్యల పైన వినతి పత్రాన్ని అందజేసి సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరారు. తధానంతరం పిట్లం మండలంలోని మద్దెల చెరువుకు చెందిన జర్నలిస్టు దత్తరెడ్డి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి పరామర్శించారు. జర్నలిస్టు భార్య కు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్  షెట్కర్, స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జాయింట్ కలెక్టర్ విక్టర్, పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హ్యాన్మాండ్లు, పిట్లం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కిష్టారెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రారంభించబోతున్నాం

**సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు**

**100 పడకల ఆసుపత్రి, ట్రామా సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు**

**విద్యుత్ సరఫరా సజావుగా సాగేందుకు  సబ్ స్టేషన్ల నిర్మాణం**

**పెండింగ్ సాగునీటి ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి**

**లాభసాటి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి**

**మిషన్ భగీరథ అదనపు పైప్ లైన్ నిర్మాణ ప్రతిపాదనలు సమర్పించాలి**

**రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి  కోమటిరెడ్డి**



**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 07**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రారంభించబోతోందని రోడ్లు భవనాలు , సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో పర్యటించి  స్థానిక ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ళ సంజీవ్ రెడ్డి లతో కలిసి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి  జిల్లా పర్యటన సందర్భంగా పూల మొక్క అందజేసి జిల్లా కలెక్టర్ అశిష్ సాంగ్వాన్ ఘన స్వాగతం పలికారు. పిట్లం మండలములోని తిమ్మనగర్ వద్ద 4  కోట్ల 86 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బ్రిడ్జ్ ను ఆయన  ప్రారంభించారు. బిచ్కుంద నుంచి డోంగ్లీ వరకు 13 కోట్ల 20 లక్షల రూపాయలతో చేపట్టిన రొడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల పై కలెక్టర్,పలు ఉన్నతాధికారులతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు.విద్యుత్ లైన్ సమస్యలు,సాగు నీటి ప్రాజెక్టులు, వైద్య ఆరోగ్య సేవలు,  వ్యవసాయం, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా, అటవీ భూముల ఆక్రమణల, మహిళా సంఘాలకు రుణాలు వంటి పలు అంశాలను మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ....  జిల్లాలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ అనుగుణంగా అదనపు సబ్ స్టేషన్ లు నిర్మించాలని,వీటి నిర్మాణానికి అనువైన భూములను ఎంపిక చేసి ప్రతిపాదనలు సమర్పించాలని, డిప్యూటీ ముఖ్యమంత్రితో చర్చించి వెంటనే సబ్ స్టేషన్ మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నీటి పారుదల ప్రాజెక్టు సంబంధించి పెండింగ్ కాల్వ నిర్మాణ పనులు,  అవసరమైన భూ సేకరణ పనుల పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. సంగమేశ్వర,  బసవేశ్వర ఎత్తిపోతల పథకాలపై నివేదిక అందించాలని అన్నారు. పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అవసరమైన ప్రతిపాదనలు జూలై 9 నాటికి అందిస్తే తదుపరి క్యాబినెట్ సమావేశంలో ఆమోదం పొందుతుందని ఆయన తెలిపారు.మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రల బోర్డర్ రిమోట్ ఏరియా ఉందని, కావున ఇక్కడ 100 బెడ్ ల ఆసుపత్రికి ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. జాతీయ రహదారి దగ్గర ట్రామా సెంటర్ అవసరం ఉందని , హైవే సమీపంలోని ఆసుపత్రిలో ట్రామా సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సన్న రకం ధాన్యం,కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. సేంద్రియ వ్యవసాయం పెరిగే విధంగా చూడాలని ఎరువుల వాడకం తగ్గించాలని అప్పుడే భూసారం కాపాడుకోగలుగుతామని అన్నారు.

వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ పకడ్బందీగా చేయాలని, వాస్తవ పరిస్థితులకు రికార్డులకు చాలా తేడా ఉంటుందని, భవిష్యత్తులో ఇలా జరగడానికి వీలు లేదని అన్నారు. వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ యూనిట్ల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి పేర్కొన్నారు.డి.ఎం.ఎఫ్.టీ నిధులను ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలకు కొనుగోలు, పాఠశాలలో మౌలిక వస్తువులు కల్పనకు వినియోగించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు.త్రాగునీటి సమస్య లేకుండా అవసరమైన అదనపు పైప్ లైన్, బోర్ వెల్స్ పనులకు సర్వే నిర్వహించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు దశల వారిగా అర్హులందరికీ అందుతాయని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు త్వరగా గ్రౌండ్ చేసి నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అన్నారు.5 లక్షల రూపాయల 4 దశలలో లబ్ధిదారుల ఖాతాలలో గ్రీన్ ఛానల్ ద్వారా జమ చేయడం జరుగుతుందని అన్నారు.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు లక్షల మేరకు అందించాలని మంత్రి తెలిపారు. జిల్లాలో తదుపరి అటవీ భూముల ఆక్రమణ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు ఇబ్బందులు కలిగించ వద్దని అన్నారు.అటవీ ప్రాంతంలో పాత రోడ్డు మరమ్మత్తు, పునః నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కలెక్టర్ అశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ....మంత్రి ఆదేశాల మేరకు ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదన సమర్పిస్తామని అన్నారు.

ప్రభుత్వ ఆలోచన ప్రకారం మహిళా సంఘాల ద్వారా క్యాంటీన్ పెట్రోల్ బంక్ రైస్ మిల్ వంటి ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో  సబ్ కలెక్టర్ కిరణ్మయి, జాయింట్ కలెక్టర్ విక్టర్, జిల్లా అధికారులు , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.





# అన్నంలో పురుగులు



**గిరిజన గురుకుల పాఠశాల వసతిగృహ విద్యార్థినుల రాస్తారోకో**

**ఎల్లారెడ్డి బాన్సువాడ ప్రధాన రహదారిపై బైఠాయింపు**

**ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన**

**కలెక్టర్ ఆదేశాలతో ఘటనా స్థలానికి అదనపు కలెక్టర్**

**వసతి గృహం క్షుణ్ణంగా తనిఖీ**

**అనంతరం వారితో కలిసి భోజనం చేసిన విక్టర్**

**ఆయన కంచంలోనూ వెలుగు చూసిన పురుగులు**

**పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చిన స్టూడెంట్స్**

**పరిష్కరిస్తామని హామీ**

**ఎల్లారెడ్డి జూలై-7(ప్రజా జ్యోతి)** అన్నంలో పురుగులు వస్తున్నాయని సోమవారం ఎల్లారెడ్డి గిరిజన బాలికల గురుకుల పాఠశాల వసతి గృహ విద్యార్థినులు ఎల్లారెడ్డి బాన్సువాడ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ గిరిజన గురుకుల పాఠశాలలో చదువుతున్న తాము తింటున్న అన్నంలో తరచుగా పురుగులు వస్తున్నాయని ఈ విషయంపై పలుమార్లు ప్రిన్సిపాల్, అధ్యాపకుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ వారు ఏమాత్రం పట్టించుకోవడంలేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నంలో పురుగులు వచ్చిన ఉపాధ్యాయునీయులు స్పందించకపోవడంతో తప్పని పరిస్థితుల్లో తాము రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. విద్యార్థినీలు రాస్తారోకో చేపడుతున్న స్థలానికి తహశీల్దార్ ప్రేమ్ కుమార్ వచ్చి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థినీలు రాస్తారోకోను విరమించారు. విచారణ చేపట్టాలని కలెక్టర్.. సాంగ్వాన్.. అదనపు కలెక్టర్ విక్టర్‌ను ఆదేశించారు. హుటా హుటిన గిరిజన బాలిక గురుకుల పాఠశాలను చేరుకొని తనిఖీ చేశారు. వంటగదిని, స్టోర్ రూమ్ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన తినే భోజనంలోనే పురుగులు రావడంతో అధికారులు అవాక్కయ్యారు. విద్యార్థినులతో మాట్లాడారు. పాఠశాలలోని డైనింగ్ హాల్, స్టాక్ రూమ్, వాష్ రూమ్ లను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని, త్వరితగతిన విద్యార్థినుల సమస్యలను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ ప్రేమ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేష్, ఎంఈఓ రాజులు తదితరులున్నారు.

### ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు : తేజావత్ ఝాన్సీరాణి బైపీసీ ద్వితీయ సంవత్సరం



గత వారం రోజుల నుంచి అన్నంలో పురుగులు వస్తున్నాయని ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లాం. మెనూను ప్రకారం భోజనం పెట్టడం లేదు. అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి.

### బాత్రూంకు తలుపులు లేవు.. నీటి సమస్యలు తీవ్రం : బర్మావత్ బిందు బైపిసి ద్వితీయ సంవత్సరం



హాస్టల్ ళ్లలో నీళ్ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. మాకు స్నానం చేయడానికి, మరుగుదొడ్లుకు పోవడానికి సరిపడినంతా నీరు లేదు. బాత్రూంలకు తలుపులు సరిగా లేవు. చాలా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాం.

### వారం నుంచి పురుగుల అన్నమే దిక్కు : సవిత ఎంపీసీ ద్వితీయ సంవత్సరం



మాకు ప్రభుత్వం కేటాయించిన మెనూ ప్రకారం భోజనం పెట్టాలి. ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యంలో పురుగుల బియ్యం వస్తున్నాయి. గత వారం రోజుల నుంచి పురుగుల అన్నమే పెడుతున్నారు.



